సర్వే షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం చేయాలి

- డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క
- కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 29: సమగ్ర ఇంటింటి సర్వే షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఖమ్మం మధిర తాసీల్దార్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీలో సీఎస్ శాంతకుమారి, బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు రాష్ట్రస్థాయిలో పాల్గొన్నారు. సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లాస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై డిప్యూటీ సీఎం వివరించారు. ఈ సర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకొస్తుందన్నారు. అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. సర్వే సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, ధరణి పాస్ పుస్తకాలు, కుటుంబం దగ్గర ఉంచుకునేలా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికి స్టిక్కర్ అంటించాలన్నారు. జిల్లా నుంచి కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండలాల నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేనెల 6నుంచి సమగ్ర కుటుంబ సర్వే

జిల్లాలో నవంబర్ 6 నుంచి 18వరకు సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ విజయేందిరబోయి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ కుల సర్వేను పకడ్బందీగా, ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వాలని సంబంధిత మాస్టర్ ట్రైనర్లను ఆదేశించారు. అన్ని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈనెల 30న మండల స్థాయిలో ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు శిక్షణ ద్వారా అవగాహన కల్పించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు శివేంద్రప్రతాప్, మోహన్‌రావు, డీఆర్వో రవికుమార్, జెడ్పీ సీఈవో వెంకటరెడ్డి, డీపీవో పార్థసారథి, సీపీవో రవీందర్, డీఈవో రవీందర్, సీఎంవో బాలు యాదవ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ విజయేందిరబోయి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు

ఓటరు ముసాయిదా జాబితాపై..

ఓటరు ముసాయిదా జాబితాపై మంగళవారం కలెక్టర్ విజయేందిర బోయి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 1 జనవరి 2025 నాటికి 18ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఈ నెల 29నుంచి వచ్చే నెల 28వరకు నూతనంగా ఓటరు నమోదు, మార్పులు, చేర్పుల తోపాటు ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్‌స్థాయిలో ఏజెంట్లను నియమించే దిశగా జాబితాలు సమర్పించాలన్నారు.

పాలమూరు జిల్లా కల సాకారం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 29: మహబూబ్‌నగర్ జిల్లా కలసాకారమైందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇంజినీరింగ్, లా కళాశాలలకు త్వరలో సీఎం చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఇంజినీరింగ్, లా కళాశాల మంజూరు చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

ఎడ్యుకేషనల్ హబ్‌గా పాలమూరు

ఎడ్యుకేషనల్ హబ్‌గా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దుతున్నట్లు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మహబూబ్‌నగర్ ఎంఈవో కార్యాలయంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రేపు పాలమూరు విశ్వవిద్యాలయంలో జరిగే కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని కోరారు.

యూనివర్సిటీలో స్థల పరిశీలన

పాలమూరు యూనివర్సిటీలో నూతనంగా ఏర్పాటు చేయనున్న లా, ఇంజినీరింగ్ కళాశాలలకు వర్సిటీ ఆవరణలో మంగళవారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, పీయూ వీసీ శ్రీనివాస్, రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి తదితరులు స్థలాన్ని పరిశీలించారు. యూనివర్సిటీ పరీక్షల విభాగం వెనుకవైపున నిర్మిస్తున్న రీసెర్చ్ బిల్డింగ్ పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అమ్మవారి ఆశీస్సులు ఉండాలి

పాలమూరు, అక్టోబర్ 29: పాలకొండలోని పోచమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే యెన్నం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, డీఈవో రవీందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సిం హారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, సీఎంవో బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, హెచ్ఎంలు, ప్రిన్సిపాళ్లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

8న 'బీసీ కమిషన్' ప్రజాభిప్రాయ సేకరణ

- అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 29: స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల దామాషాపై ప్రభుత్వం నియమించిన బీసీ కమిషన్ నవంబర్ 8న మహబూబ్‌నగర్ జిల్లాలో బహిరంగ విచారణ చేపట్టనున్నదని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో బీసీ సంఘాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ కమిషన్ పర్యటన, విధి విధానాలపై వివరించారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి మహబూబ్‌నగర్ కలెక్టరేట్‌లో కమిషన్ చైర్మన్ నిరంజన్ నేతృత్వంలో వచ్చేనెల 8న ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు తమ అభిప్రాయాలను కమిషన్‌కు తెలియజేయవచ్చని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ టీమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ కమిషన్ విచారణ, రిజిస్ట్రేషన్ ఫారంలు అందజేయడం జరుగుతుందన్నారు. ఆయా పార్టీలు, వివిధ సంఘాల నాయకులు ప్రజలు తమ విజ్ఞాపనలు, వినతులను ఆరు సెట్లల్లో నోటరీ చేసిన అఫిడవిట్‌లను సమర్పించాలని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి టోకెన్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. బీసీ సంక్షేమశాఖ అధికారిణి ఉన్నారు.

విద్యార్థిని చితకబాదిన ప్రిన్సిపాల్

జడ్చర్ల, అక్టోబర్ 29 : రెండో తరగతి చదువుతున్న విద్యార్థిని ప్రిన్సిపాల్ సోమవారం చితకబాదిన సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఉన్న నవోదయ పాఠశాలలో నిఖిల్ 2వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం ఉదయం చిన్నారికి తల్లి స్నానం చేయిస్తుండగా.. ఒంటిపై వాతలు ఉండడాన్ని గుర్తించి అడగడంతో సోమవారం ప్రిన్సిపాల్ కొట్టాడని చెప్పాడు. దాంతో విద్యార్థి తండ్రి నాగేశ్ పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్‌ను అడిగేందుకు వెళ్లగా.. అందుబాటులో లేడు. గతంలోనూ ఓ విద్యార్థినిని ప్రిన్సిపాల్ కొట్టడం.. అదే సమయంలో డీఈవో పాఠశాలను సందర్శించి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని చెప్పారని, కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు తెలిపారు. ఎంఈవో మంజూలాదేవిని వివరణ కోరగా విద్యార్థిని కొట్టిన ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకుంటామన్నారు.

చెరువుల్లో చేపపిల్లల విడుదల

మరికల్/ధన్వాడ, అక్టోబర్ 29 : మత్స్యకారులు ఉచిత చేప పిల్లల పంపిణీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి తెలిపారు. మంగళవారం మరికల్, ధన్వాడ మండల కేంద్రాల్లోని చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేశారు. మరికల్‌లో రెండు లక్షలు, ధన్వాడలో 1.09 లక్షల చేప పిల్లలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మంతు పాల్గొన్నారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి

మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని సదాశివారెడ్డి పేర్కొన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో ధన్వాడ మండలంలోని 16 గ్రామాలకు చెందిన వంద మంది లబ్ధిదారులకు పెరటి కోళ్లను పంపిణీ చేశారు. అలాగే మరికల్‌లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఎంపీడీవో కొండన్న 104 మంది లబ్ధిదారులకు 1,500 కోళ్లను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ధన్వాడ ఎంపీడీవో సాయిప్రకాశ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుణ, స్వాతి, జ్యోతి, ఏపీఎంలు చెన్నప్ప, హన్మంతు, నాయకుడు మాధవరెడ్డి పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నారాయణపేట టౌన్, అక్టోబర్ 29 : రైతులు పత్తి కొను గోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసు కొని మద్దతు ధరను పొందాలని సదాశివారెడ్డి కోరారు. మండలంలోని అప్పక్‌పల్లి శివారులో ఉన్న మారుతి మిల్లులో కొను గోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General Public is hereby informed that, on 09-10-2024 at afternoon 02.30 P.M., My client Mr. KOTHA ISHTARAIAH, S/o. Bheemaiah, Aged 44 years, Occ: Agriculture, R/o. 3-1, Tirmalapur Village, Rajapur Mandal, Mahabubnagar District-509 202 has Lost his Original SADA BAINAMA SALE DEED pertaining to Agricultural Land bearing Sy.No. 194/ఈ to an extent of Ac. 2-25 Gts. and Sy.No. 281/అ/1ఆ to an extent of Ac. 1-00 Gts., situated at Thirumalapur Village, Rajapur Mandal, Mahabubnagar District, Telangana and inspite of his best efforts, it has not been traced out till date. If any persons founds the above Document, they may be returned to the under mentioned address and get suitable reward within 15 days from the date of this notice, afterwards, my client will initiate legal process according to law for getting alternative Documents.

Sd/- MARRI NARENDER REDDY,
B.A., B.L., (Spl.) PG-Cyber Law,
Advocate High Court of Telangana,
Off: Plot No. 24, Soujanya Colony,
New Bowenpally,
Secunderabad-500 011,
Ph: 9394759735.

పోలీసులు ప్రజలతో కలిసి పని చేయాలి

- పాలమూరు ఎస్పీ జానకి

పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కనాటిన ఎస్పీ జానకి

భూత్పూర్, అక్టోబర్ 29: పోలీసులు ప్రజలతో కలిసి పని చేయాలని ఎస్పీ జానకి పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం భూత్పూర్ సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు ప్రతిఒక్కరూ విధిగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీసు క్వార్టర్స్, ఫోరెన్సిక్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లోని బృందంతో కలిసి ఫొటో దిగారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రామకృష్ణ, ఎస్సైలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, శ్రీనివాసులు, శేఖర్, నాగన్న పాల్గొన్నారు.

కురుమూర్తికి ప్రత్యేక బస్సులు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 29: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా రీజియన్ పరిధిలోని 9 డిపోల నుంచి 179 బస్సులను ప్రత్యేకంగా కురుమూర్తి జాతరకు నడిపిస్తున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శబరిమలైకు అద్దె ప్రాతిపాదికన..

శబరిమలై యాత్రకు బయలుదేరే భక్తులకు అద్దె ప్రాతిపాదికన బస్సులను ఇవ్వనునట్లు ఆర్టీసీ ఆర్ఎం శ్రీదేవి మంగళవారం ప్రకటనలో తెలిపారు. బస్సులో ప్రయాణించే భక్తుల కోసం బస్సులో టీవీ సౌకర్యం, ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంట మనుషులతోపాటు ఒక మనిషిని ఉచితంగా ప్రయాణించడానికి ఆర్టీసీ అవకాశం కల్పిస్తుందని తెలిపారు. బస్సు అద్దెకు తీసుకున్న గురుస్వామికి ఉచిత ప్రయాణం ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు డిపో మేనేజర్లను కలవాలని తెలిపారు.

బాస్కెట్‌బాల్ పోటీల ఎంపికలు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 29:క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఉమ్మడి జిల్లా ఎస్ జీఎఫ్ అండర్-14, 16, 19 పోటీల ఎంపికలకు హాజరై మాట్లాడారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. పోటీల్లో 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికచేసిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పాపిరెడ్డి, సెక్రటరీ శారదాబాయి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శి కురుమూర్తి గౌడ్‌పాల్గొన్నారు.

పకడ్బందీగా కుటుంబ సర్వే

నారాయణపేట టౌన్, అక్టోబర్ 29 : జిల్లాలో కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. కుటుంబ సర్వే నిర్వహణపై మంగళవారం కలెక్టరేట్‌లో అధికారులకు శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాలను ఎన్యుమరేటర్ బ్లాక్‌లుగా విభజించి.. 150 కుటుంబాలకు ఒక బ్లాక్‌గా కేటాయించామన్నారు. ఒక్కో ఎన్యుమరేటర్‌కు ఒక్కో బ్లాక్ సర్వే కోసం బాధ్యతలు అప్పగిస్తామన్నారు. 2011లో గుర్తించిన బ్లాక్‌ల ప్రామాణికంగా ప్రస్తుతం ఉన్న కుటుంబాలను గుర్తించాల్సి ఉంటుందన్నారు. సూపర్‌వైజర్లు ఎన్యుమరేటర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఇవ్వాలన్నారు. వివరాల సేకరణ అనంతరం డేటా ఎంట్రీ సైతం పక్కాగా నిర్వహించాలన్నారు. అంతకుముందు కుటుంబ సర్వే నిర్వహణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతకుమారి నిర్వహించిన వీసీలో కలెక్టర్ పాల్గొన్నారు. సమావేశంలో డీపీవో కృష్ణ, ఇన్‌చార్జి సీపీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు సునీత, భోగీశ్వర్, మండల ప్రత్యేక అధికారులు, తాసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ సబ్జెక్టులకు మూలం గణితశాస్త్రం

- పీయూ వీసీ జీఎన్.శ్రీనివాస్
- పీయూలో కృత్రిమ మేధా కోర్సులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 29: సైన్స్ సబ్జెక్టులకు గణిత శాస్త్రమే మూలమని పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్ అన్నారు. పీయూ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో టీజీ కాస్ట్ సౌజన్యంతో మంగళవారం వర్సిటీ లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గణితశాస్త్ర విశ్లేషణ లేకుండా రీసెర్చ్‌కు మనుగడ లేదన్నారు. పీయూలో త్వరలో కృత్రిమమేధ కోర్సులు ప్రవేశపెడతామని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గణితంలో విద్యార్థులు పట్టుసాధించాలని సూచించారు. ముఖ్యవక్తగా హాజరైన కర్ణాటక దేవనగిరి యూనివర్సిటీ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. గణితంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. వ్యాసరచన, ఉపన్యాస క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు, వక్తల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, చైర్మన్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, కన్వీనర్ రవీందర్ రెడ్డి, కోకన్వీనర్ మధు, కోఆర్డినేటర్లు నాగరాజు, సురేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భారతి, అశోక్‌కుమార్, యాదగిరి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, పీయూ పీఆర్వో రవికుమార్, వనపర్తి, కొల్లాపూర్, గద్వాల పీజీ సెంటర్ల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైస్‌చాన్స్‌లర్ జీఎన్.శ్రీనివాస్

జాతీయస్థాయిలో పీయూ సత్తా చాటాలి

- సీవోఈ రాజ్‌కుమార్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 29: పాలమూరు యూనివర్సిటీ సత్తా జాతీయ స్థాయిలో చాటాలని పీయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం పీయూ క్రీడావిభాగం వద్ద క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. యువత విద్య, క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. క్రీడలపై చూపే మక్కువ భవిష్యత్‌లో ఉన్నతమైన విలువలతో కూడిన విజయాలను అందిస్తుందన్నారు. అంతకుముందు క్రీడావిభాగంలో పాలమూరు యూనివర్సిటీ టేబుల్ టెన్నీస్ (పురుషుల విభాగం), చెస్ (మహిళలు-పురుషుల) విభాగంలో క్రీడాకారులను సౌత్‌జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీలో పాల్గొనేందుకు ఎంపికలు చేశారు. టేబుల్ టెన్నిస్ పురుషుల జట్టుకు జాన్‌పాల్, సాయికృష్ణ, సంతోష్‌నాయక్, శ్రీకాంత్, బడేసాబ్ ఎంపికయ్యారు. చెస్(మహిళల విభాగం)లో వై.పూజిత, పి.నైనిష, బి.హిమబిందు, బి.అనిత, హెచ్.సుశ్మిత, పురుషుల విభాగంలో అకాశ్‌కుమార్, శివరాజ్, జితేందర్, హరీశ్, వెంకటేశ్ ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు వీఐటీ వేలూరు, వేల్‌టెక్ చెన్నై, గీతమ్ యూనివర్సిటీలో నిర్వహించే సౌత్‌జోన్, ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నీలో పాల్గొంటారని పీయూ ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమాల్లో పీడీలు సత్యభాస్కర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, చెస్ కోచ్‌లు హేమంత్, సిబ్బంది మన్యం, శారద, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో సీవోఈ రాజ్‌కుమార్, పీడీలు

'బీఆర్ఎస్‌ను వీడిన కౌన్సిలర్లపై చర్యలు తప్పవు'

- పార్టీని వీడిన నలుగురు కౌన్సిలర్లకు నోటీసులు
- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పిట్టల మురళి

జడ్చర్లటౌన్, అక్టోబర్ 29: మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నుంచి కౌన్సిలర్లుగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీలో చేరిన నలుగురు కౌన్సిలర్లకు బీఆర్ఎస్ నుంచి నోటీసులు జారీచేసినట్లు పార్టీ పట్టణాధ్యక్షుడు మురళి పేర్కొన్నారు. మంగళవారం జడ్చర్లలోని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురళి మాట్లాడుతూ.. జడ్చర్ల మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందిన 1వ వార్డు ఫహీమ్ఖాజ్, 6వ వార్డు రమేశ్, 9వ వార్డు చైతన్యచౌహాన్, 20వ వార్డుకు చెందిన శ్రావణి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన నలుగురిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు చెందిన 19మంది కౌన్సిలర్లు ఉన్నారని, త్వరలో జరగబోయే మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో మరలా బీఆర్ఎస్ చెందిన వారే చైర్మన్ అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

ముడాను విస్తరించరాదు

ముడాను విస్తరిస్తే నిరుపేదలపై భారం పడుతుందని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ముడాను ఇప్పుడు ఉన్న పరిధిని విస్తృతం చేసేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్య దుర్మార్గమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామాలను ముడాలో కలిపితే నిరుపేదలపై ఇంటినిర్మాణ అనుమతుల కోసం ప్రజలు ముడాచుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఇప్పుడున్న ముడా పరిధిని దాటితే గ్రామాల అభివృద్ధి కుటుంపడుతుందన్నారు. ముడా విస్తరణపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లా వెనుకబడ్డ జిల్లా కావున ముడాతో ప్రజలపై భారం తప్పా మరేదికాదన్నారు. అందుకే ఇలాంటి ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. సమావేశంలో మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, ఇంతియాజ్‌ఖాన్, రామ్మోహన్, హఫీజ్, బాలు తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మురళి

ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపిక

నారాయణపేట రూరల్, అక్టోబర్ 29 : జిల్లాలో 2023-24 సంవత్సరానికిగానూ 18 పాఠశాలలు జిల్లా స్థాయి ఇన్ స్పైర్ అవార్డులకు ఎంపికైనట్లు డీఈవో అబ్దుల్ ఘని మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఎంపికైన ప్రాజెక్టులకుగానూ రూ.10వేలు ఖాతాల్లో జమ చేశామని, వీటిని నవంబర్ నాలుగో వారంలో నిర్వహించే జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టు కోసం వెచ్చించాలన్నారు. నందిని (కేజీబీవీ,ధన్వాడ), ఖాజా, రాజేశ్వరి (జెడ్పీహెచ్ఎస్, భూనీడు), నరేశ్, అభిరాంరెడ్డి (జెడ్పీహెచ్ఎస్, దామరగిద్ద), కల్పన (జెడ్పీ హెచ్ఎస్, బిజ్వార్), ఐశ్వర్య (జెడ్పీ హెచ్ఎస్ కాన్‌కుర్తి), స్వాతి (జెడ్పీ హెచ్ఎస్ బాలికలు), స్వప్న (జెడ్పీ హెచ్ఎస్, గుండుమాల్), మహేశ్, సంతోష్ (జెడ్పీహెచ్ఎస్, మద్దూర్), శిరీష, పవిత్ర (టీజీడబ్ల్యూఆర్ఎస్, మద్దూర్), గాయత్రి (కేజీబీవీ, మాగనూర్), కావ్య (జెడ్పీ హెచ్ఎస్, మరికల్), అనూష (జెడ్పీహెచ్ఎస్, నర్వ), సహస్ర (టీజీడబ్ల్యూఆర్ఎస్, ఊట్కూర్) విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. వివరాలకు సైన్స్ అధికారి భానుప్రకాశ్ (94401 67947)ను సంప్రదించాలన్నారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు శిక్ష

- రూ. 20వేలు జరిమానా విధించిన ప్రధాన న్యాయమూర్తి ఎండీ రఫీ
- పోలీసుల పనితీరును అభినందించిన ఎస్పీ యోగేశ్‌గౌతం

ఊట్కూర్, అక్టోబర్ 29: మండలంలోని ఓ గ్రామంలో బాలికపై లైంగిక దాడికి పాల్పడగా ఆత్మహత్యకు పాల్పడిన ఘటనకు సంబంధించి మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుడికి 9ఏండ్ల 4నెలల కఠిన కారాగార శిక్షను విధిస్తూ తీర్పును వెల్లడించారు. 2020 ఆగస్టు 25న జరిగిన బాలిక లైంగికదాడికి సంబంధించి ఊట్కూర్ పోలీసులు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. నాలుగేండ్ల అనంతరం లైంగికదాడి ఘటనపై జిల్లా కోర్టు సంచలన తీర్పును వెల్లడించడంతో బాలిక తల్లిదండ్రుల తోపాటు ప్రజా సంఘాల నేతలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రివార్డులను అందజేస్తాం: ఎస్పీ

బాలికపై లైంగిక దాడి ఘటనకు సంబంధించి కోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్పీ యోగేశ్‌గౌతం మంగళవారం ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. గ్రామానికి చెందిన బాలిక(16)ను ఇదే గ్రామానికి చెందిన యువకుడు బాలమోళ్ల బాలరాజు ఏడాదిగా ప్రేమపేరుతో వేధింపులకు గురిచేశాడు. ఇది తెలుసుక